# ...మేలెంచు!

సాయం సమయం. చలికాలం. ఆరు గంటలకే చీకటి అలుము కుంటోంది.

బస్టాప్ ఎప్పటిలాగే జనాలతో కిట కిటలాడ్తూంది. వచ్చే బస్సులు, పోయే బస్సులు; ఎక్కే ప్యాసెంజర్లు, దిగే ప్యాసెంజర్లు; గమ్యాన్ని చేరినవారు, గమ్యం వైపు పయనిస్తున్న వారూ-అందరూ జీవన యానంలో ఓ భాగమై తమ వంతు పాత్రను పోషిస్తు న్నారు.

సువర్ణ తన అత్తా మామల్ని ట్రైనె క్కించడానికి స్టేషన్‌కి వెళ్ళింది. తన భర్తకు ఆఫీసు పనిమీద అనుకో కుండా బెంగుళూరు వెళ్ళాల్సి వచ్చింది. అత్తామామల కోసం పది రోజుల ముందే టికెట్స్ రిజర్వ్ చేశారు. ట్యూషన్ నుంచి తన బిడ్డ వస్తే తమ దగ్గర ఉంచుకోమని పక్కింటి వాళ్ళకు చెప్పి సువర్ణ తానే అత్తమామల్ని తీసుకొని రైల్వేస్టేషన్‌కె ళ్లింది. వాళ్ళను ట్రైన్ ఎక్కించి తమ యింటి కోసం బయలుదేరి బస్టాప్‌లో వెయిట్ చేస్తూంది.

కానీ తానెక్కవలసిన బస్సు ఎంత సేపటికీ రానేలేదు. బస్టాప్ చివరన నిల్చొని చీకటి పడ్తూందని ఆత్రుతతో ఎదురుచూస్తూన్న సువర్ణ ముందు ఓ ఆటో సర్రున ఆగింది. ఆటోడ్రైవర్ సువర్ణ వైపు తొంగిచూస్తూ "మేడమ్..దిల్‌సుఖ్‌నగర్..ఐదు రూపా యలు" అన్నాడు.

సువర్ణ జవాబివ్వలేదు.

ఆటోను మెల్లగా ముందుకు నడుపుతూ- "ఆటోలో ఇద్దరూ లేడీసే ఉన్నారు మేడమ్" అన్నాడు సువర్ణ వైపు చూస్తూ.

"ఆగు" అన్నట్లు సైగ చేసి సువర్ణ ఆటోను చేరి తొంగి చూసి "దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌లో వదిలి పెట్టాలి" అంది.

"అలాగే..జల్దీ కూర్చోండి మేడమ్. ఆర్టీసోడు వస్తె గొడవ చేస్తడు" అంటూ తొందర పెట్టాడు ఆటో డ్రైవర్.

సువర్ణ ఆటోలో కూర్చొంది. ఆటో స్పీడందు కుంది. ఆటోలో అప్పటికే కూర్చొని ఉన్న ప్యాసెం జర్లు వయస్సు మళ్ళిన భారీ శరీరాలు. ఇద్దరికే ఆటో సరిపోయింది. సువర్ణ కూర్చోటంతో యిరుకుతో ఇబ్బంది పడ్తూ "మీటరు చార్జీలు మా దగ్గర తీస్కుంటూ యింకా ప్యాసెంజర్లను ఎక్కించుకుంటు న్నావ్?" అంటూ అసహనంతో పల్కింది ఓ ముసలా విడ.

"దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌లో దిగబెట్టమంటే ఎవర్నీ ఎక్కిస్కోను. మీకు యింటి దాకా దిగబెట్టాలంటే సందులు, గొందులు దాటి వాపసు రానీకి పెట్రోలు పైసలు ఎవ్వరిస్తరు మరి? ముందే జెప్పిన గదా, ఇంకొక్క ప్యాసెంజర్ని ఎక్కిస్కుంటాని..గులుక్కుం టున్నావ్ ఎందుకమ్మా" ఆటోను పరుగెత్తిస్తూ విసు రుగా జవాబిచ్చాడు ఆటో డ్రైవర్.

పెద్దమనిషి కిక్కురు మనలేదు. ఆటో పరుగులు తీస్తూ దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌కు చేరువయ్యింది. ఆటో డ్రైవర్ ముందుకు చూస్తూ ఆటో స్లో చేశాడు.

"ఇంకా ముందుకు యాడ్కి తీస్కపోతు న్నావ్..పక్కగల్లీలోకి తిప్పు" ఆటోడ్రైవర్‌తో అంది ఆ ముసలావిడ.

"అయ్యో రామా! జర నిమ్మలంగా కూర్చోమ్మా! ఎన్క బండి వస్తూంటే ఆటో ఎట్లా టర్న్ చెయ్యాలే. ఈ దార్లన్నీ నాకు ఎరకమ్మా. నిన్ను యింటి దగ్గర దిగబె డ్తగదా, గుబులెందుకు పడ్తున్నావ్" అంటూ విసుక్కు న్నాడు ఆటోడ్రైవర్.

"డ్రైవర్ ఆటో టర్న్ చేశాక కాస్త రోడ్డు పక్కన ఆపితే నేను దిగిపోతాను" అంది సువర్ణ.

"ఎందుకు మేడమ్. రెండు నిమిషాల్లో ఈళ్ళను దింపి వాపస్ వచ్చేస్తాం" ఆటో మలుపు తిప్పుతూ పలికాడు డ్రైవర్.

"లేదు, అవసరం లేదు. నేనిక్కడ దిగి ఆకాస్త దూరం నడిచి వెళ్తా" అంది సువర్ణ. ఐదు రూపాయల నోటు పర్సు నుంచి తీస్తూ.

"గట్లెందుకు మేడమ్, మీ తాన పైసల్ తీస్కొని హాఫ్ కిలోమీటరు ఎందుకు నడిపిస్తా. అన్యాయంగా వచ్చే పైసలు ఒంటికి పట్టవు" అంటూ ఆటో పరుగె త్తిస్తూనే తన మంచితనపు నమూనాను ప్రదర్శిం చాడు ఆటోడ్రైవర్.

సువర్ణ యింకేమీ అనలేదు. ఆటో మలుపు తిరిగి కాలనీ రోడ్ల వెంట పరుగెత్తసాగింది. రెండు మూడు సందులు తిరిగాక ఓ గేటు ముందు ఆటో ఆగింది.

"కిరాయి ఎంతైంది" అంటూ మీటరు వైపు తొంగి చూస్తూనే అడిగింది ముసలావిడ. మీటరు చూసి చెప్పాడు డ్రైవర్. చిన్న పాకెట్టు తీసి తెరచి కొన్ని నోట్లు తీసి యిచ్చింది. డబ్బు చేతిలోకి తీసు కొని "రెండు రూపాయల చిల్లర నా దగ్గర లేదమ్మా" అన్నాడు ఆటోడ్రైవర్.

"నా దగ్గరా లేదు. ఏం చెయ్యమంటావో" ముస లావిడ అంది.

"మీ దగ్గరుందా మేడమ్" సువర్ణను అడిగాడు ఆటోడ్రైవర్.

"ఐదు రూపాయల నోటుంది" సువర్ణ అంది.

"పోనీ పెద్దమ్మా! రెండు రూపాయల చిల్లర లేదు...యిడ్చి పెట్టు" పెద్దమనిషితో అన్నాడు డ్రైవర్.


"ఎక్స్ట్రా ప్యాసెంజర్‌ను ఎక్కిస్కోని యిబ్బంది పెట్టింది చాలదేంటీ.." అంటూ మొండిగా పల్కింది పెద్దమనిషి.

"ఇదిగో ఈ ఐదు రూపాయిలుంచుకో..ప్యాసెం జర్ని కూసోబెట్కున్నానని ఊర్కే గులుక్కుంటు న్నావ్" అంటూ ఐదు రూపాయల నోటును ఆమె చేతిలో పెట్టి ఆమె ఏమో అనబోతున్నా విన్పించుకో కుండా ఆటో స్టార్ట్ చేసి బయలుదేరాడు ఆటోడ్రైవర్.

"ఏం మనుషులున్నారు మేడమ్...మాట్లాడతరొ కటి, చేస్తరొకటి, ముందే మాట్లాడుకున్నా-ప్యాసెం జర్ను కూసబెట్కుంటా అని. సరేనన్నది. కూసున్నప్పటి సంది ఏడ్పు షురూ జేసింది" అంటూ సువర్ణతో అన్నాడు.

"సరే పోనీ..నా వల్ల నీకైన మూడు రూపాయల నష్టాన్ని నేనే భరిస్తాలే" సువర్ణ అంది.

ఎస్సారె



"గట్ల మంది సొమ్ము తినను మేడమ్..పైసలు న్నోళ్ళే ఇంకా మంది సొమ్ము తింటరు" ఆటో పరిగెత్తిస్తూ పల్కాడు డ్రైవర్.

సువర్ణ అతని నిజాయితీని లోలోనే మెచ్చుకుంది. ఆటో మళ్ళీ మెయిన్ రోడ్డును చేరింది.

"ఏడిదాకా పోవాలి మేడమ్" సువర్ణను అడిగాడు ఆటో డ్రైవర్.

"దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌లో వదిలెయ్" అంది సువర్ణ.

"నేను హయత్‌నగర్ పోతున్నా. ఆటో రిటర్న్ చేసేదుంది. మీరు గాసైడే పోయేదుంటే డ్రాప్ చేస్తాను. బస్సు చార్జీ యిస్తే చాలు. ఆడ ప్యాసెంజర్సు దొర్కితే ఎక్కిస్కుంటా" అంటూ సువర్ణ ఆమోదం కొరకు ఎదురు చూశాడు ఆటోడ్రైవర్.

సువర్ణ టైమ్ చూసుకొంది. ఏడు దాటింది. చీకటి ముదిరింది. సువర్ణ ఇల్లు హయత్‌నగర్ దగ్గర్లో ఓ కాలనీలో ఉంది. 'ఇంత చీకటిలో ఆటోలో పోవటమా?' సందిగ్ధంలో పడి కాస్త ఆలోచించి 'ఆటో వాడు మంచి మనిషిలా ఉన్నాడు. చాలా చోట్ల తన నిజాయితీని ప్రదర్శించుకున్నాడు. అయినా ఏదెనిమిది గంటలకే భయమెందుకు?...రోడ్డు వెంట ఇంత ట్రాఫిక్ ఉండనే ఉంది' అంటూ తన్ను తాను సముదాయించుకొని "అలానే ప్యాసెంజర్సు దొరుకుతారేమో చూడు" అంది.

ఆటోవాడు బస్టాప్ మీదుగా ఆటోను నెమ్మదిగా నడుపుతూ ప్యాసెంజర్స్ కోసం ప్రయత్నించాడు. ఆడవాళ్ళు ఎవ్వరూ ముందుకు రాలేదు. ఆటో స్పీడందుకుని ముందుకు కదిలింది. కాస్త ముందుకెళ్ళాక రోడ్డు పక్కన ఆటో ఆపాడు డ్రైవర్.

"ఒక్క నిముషం మేడమ్. గిప్పుడే వస్తా" అంటూ రోడ్డు పక్కనున్న షాప్స్ వైపు నడిచాడు.

టెలిఫోను బూత్‌ను చేరాడు. ఓ ఇరవై సంవత్సరాల హ్యాండికాప్డ్ యువకుడు బ్యాంక్ సహాయంతో బూత్ నడుపుకుంటున్నాడు.

ఆ యువకుణ్ణి పలకరించి "ఫోన్ చేస్కుంటా తమ్మీ" అంటూ రిసీవర్ అందుకున్నాడు.

"హల్లో..హల్లో శీనూ" గొంతు తగ్గించి పల్కాడు ఆటో డ్రైవర్.

"చెప్పు భై" అవతలి గొంతును పసిగట్టి పల్కాడు శీను.

"ఏడున్నావ్‌రా" ఆటో డ్రైవర్ గొంతులో స్పీడు.

"గిక్కడే పాన్‌షాప్ తాన ఉన్న" జవాబిచ్చాడు శీను.

"...నీ యంట ఎవరన్నా ఉన్నారా?" మెల్లిగా అన్నాడు ఆటో డ్రైవర్.

"లేదు భై ఎందుకూ?" విషయం అర్థం

కాక అడిగాడు శీను.

"ఐతే యంటనే డీర్‌పార్క్ తాన వచ్చి రోడ్డు పక్క నిల్బదు" ఎవరన్నా వింటున్నారేమోనన్నట్లు అటు యిటూ కళ్ళతో ఏరియా నంతా స్కాన్ చేస్తూ అన్నాడు ఆటోడ్రైవర్.

"ఎందుకురా" శీను గొంతులో క్యూరియాసిటీ ధ్వనించింది.

"జబర్దస్త్ మాల్ దొర్కబట్టినా. జూస్తే చాలు, నీ యవ్వ.." గొంతు స్థాయి మరింత తగ్గించి హుషారుగా పల్కాడు ఆటో డ్రైవర్.

"అర్రే..గడబిడగల్లేదన్నా ఐతే..."

"అరే హౌలా నోర్మూస్కో బే. గిరాకీ ఆటోలో కూర్చోని ఉంది. హయత్‌నగర్ పోయేదుంది. మంచి మాటల్తో పటాయించినా, లక్ సాత్ యిచ్చింది, హయాత్‌నగర్ రానీకి ఓకే అంది" క్లుప్తంగా వివరాలు తెల్పాడు ఆటోడ్రైవర్.

"మంచిగ పటాయిస్తావ్ భై" శీను గొంతులో తేనె జారినట్లై నోరు చప్పరిస్తూ పల్కాడు.

"ముందు నే జెప్పేది మంచిగ యిను. నీ యంట ఎవర్నన్నా ఎక్కిస్కోని బైక్‌మీద డీర్‌పార్క్ తాన వచ్చి నువ్వొక్కనివి నిల్బదు. నీ దోస్త్‌కు నీ బైకు తీస్కోని జర దూరం పోయి నిల్బడమను. నా ఆటో నీ దగ్గర రాంగనే లిఫ్ట్ అడుగు. నిన్ను ఆటోలో కూసోబెట్టుకుంట. నీ దోస్తు నీ బండి తీస్కోని ఆటో వెన్క వస్తడు. సమజైంది గదా..జర మంచి దోస్తును బట్టు. హౌలా గాడ్ని తెచ్చినవనుకో ప్లానంతా చెడిపోద్ది....దొరికి పోతాం. సమజైందా" అంటూ తన ప్లాన్‌ను క్లుప్తంగా వివరించాడు ఆటోడ్రైవర్.

"నువ్వేం గుబులు పడకు భై. నా దోస్త్ ఒకదున్నాడు. మంచి పోరగాడు. గాణ్ణి పట్టనీకి నాకు జర టైం బడ్తది. నువ్వు ఆటో జర స్లోగా నడుపుతుండు. నువ్వు జెప్పినట్టే డీర్ పార్క్ తాన నిల్బడి దోస్తును బండి యిచ్చి వాపసు తోలిస్తా. మంది ఎక్కువైతే పరేషానీ ఐతది. ఫోన్‌లో ఎక్కువ మాట్లాడకు. పెట్టేసేయ్" అంటూ సెల్‌జేబులో కుక్కి, కిక్ కొట్టి మోటర్ సైకిల్ పరుగెత్తించాడు శీను.

ఆటోవాడి కోసం అసహనంతో ఎదురుచూస్తున్న సువర్ణతో "సారీ మేడమ్! జర లేటయింది. మా సేట్‌కి ఫోన్ జేసి వస్తున్న. పొద్దటసంది గిరాకీ లేదు మేడమ్. బండి కిరాయి కూడా ఎల్లదు. రాత్రికి ఆటోను నేనే నద్పుకుంటాని ఫోన్ చేస్తే సేటు యిన్టలేదు..ప్చ్" అంటూ విచారంగా పల్కి ఆటో స్టార్ట్ చేశాడు డ్రైవర్.

ఆటో హయత్‌నగర్ రోడ్డు వెంట మెల్లగా పరుగెడుతూంది. వాహనాలతో రోడ్డు రద్దీగా ఉంది. సువర్ణకు ఒంటరితనం అనిపించలేదు. తన ఆటో చుట్టూ ఇతర వాహనాలు రోడ్డు వెంట పరుగెడుతూనే ఉన్నాయి. కానీ ఆటో మెల్ల మెల్లగా హైవే మీద పరుగిడుతూన్న కొద్దీ ఇతర వాహనాల రద్దీ తగ్గుతూ పోతూంది. మెల్లగా సువర్ణ మనస్సులో ఏదో తెలీని భయం చోటు చేసుకుంటూంది. ఆటో డీర్ పార్క్ దరిదాపుల్లోకి చేరే సరికి దాదాపు ఇతర వాహనాలు కరుమరుగయ్యాయి. అప్పుడప్పుడు కొన్ని ఆర్టీసీ బస్సులు దూసుకుంటూ వెళ్తున్నాయి. ఆ సమయంలో ఆటోలో హయత్‌నగర్ పోవాలనుకున్న తన నిర్ణయానికి సువర్ణ లోలోనే తనను తాను తిట్టుకుంది "ఏమైంది నా తెలివికి..ఎందుకిలా చేశాను. భగవంతుడా నన్ను క్షమించి సేఫ్‌గా యిల్లు చేర్చు తండ్రీ..ప్లీజ్!" అంటూ లోలోనే భగవంతుణ్ణి వేడుకొంది.

ఆటో డీర్క్‌పార్క్ రోడ్డు మీద ముందుకు సాగుతూంది. రోడ్డు పక్కన దూరంగా నిల్చొని ఉన్న ఓ యువకుడు దూరం నుంచే ఆటోను ఆపమంటూ కేకేస్తూ రోడ్డుమీదకు వచ్చాడు.


ఆటో స్లో అయ్యింది.

ఆ యువకుడు డ్రైవర్‌ను చేరి "హయత్‌నగర్ బస్టాప్ దగ్గర దిగబెట్టు" అంటూంటే.

"డ్రైవర్ ఆటో ఎందుకు ఆపావ్! అతన్ని ఎక్కడ కూర్చోబెట్టుకుంటావ్?" అంటూ భయాందోళనతో గట్టిగా అరిచింది సువర్ణ.

ఆ వ్యక్తి ఆటోను ఓ చేత్తో పట్టుకొని, వంగి సువర్ణ వైపు చూస్తూ "ఏమైంది మేడమ్, ఎందుకు పరేషాన్ ఔతున్నావ్. నేను డ్రైవర్ పక్కన కూసంట. నీకేం కష్టం" అంటూ డ్రైవర్ సీటు మీద ఒదిగి కూర్చున్నాడు.

"ఏం చేస్తాం మేడమ్ టైం మంచిగ లేకపోతే గిట్లనే ఐతది. పొద్దట్సంది గిరాకీ లేదంటే గీ పుగట్ గిరాకి దొరికింది" అంటూ ఆటోడ్రైవర్ ఆటో స్పీడు పెంచాడు. అప్పటివరకు నత్తలా నడిచిన ఆటో స్పీదు సడన్‌గా పెరగడంతో సువర్ణకు ముచ్చెమటలు పోశాయి. మనసు పరి పరి విధాల ఆలోచనల్తో ఊపిరాడనివ్వటం లేదు. చీకటి కూడా ముదిరిపోయింది. గట్టిగా అరవాలనుకుంది. నోరు పెగల్లేదు. అరిచినా వినే దిక్కు లేదు. ఒకటి రెండు దూసుకుపోతున్న



## ఇలియానా సమస్య!

**లాం**డ్ గ్రాబింగ్ సమస్యలు సాధారణ జనాలకే కాదు, సినిమా వాళ్లకు కూడా ఎదురవుతాయని ఎన్నోసార్లు నిరూపణ అయింది. అమధ్య సాక్షి శివానంద్ హైదరాబాద్‌లోని తన లాండ్ కబ్జా అయిందని పోలీస్ కంప్లయింట్ ఇవ్వడం, నానా గొడవా జరగడం తెలుసు కదా! ఇలాగే ఇప్పుడు ఇలియానా సొంత ఇల్లు కూడా కబ్జాకి గురైందిట. గోవా బీచ్‌కి దగ్గరలోని ఆమె సొంత ఇల్లు కొంతకాలంగా తాళం వేసి వుంచడంతో లోకల్ గూండాగారి నేతృత్వంలో ఆ ఇల్లు కబ్జా అయిపోవడమే కాకుండా కొత్తగా నిర్మాణం అవుతూ రంగులు పులుముకోవడం చూసిన ఇలియానా లీగల్‌గా ప్రొసీడ్ అవడానికి తగిన పథకాలు వేస్తోందిట. పాపం! ఎవరికైనా తప్పవన్నమాట భూమి తగాదాలు!

వాహనాలు తప్ప.

సడన్‌గా డ్రైవర్ దారి మార్చాడు.

ఉలిక్కిపడి, భయంతో "ఏయ్ ఇటెక్కిడికీ" అంటూ గొంతు చిరిగేలా అరిచింది.

"హిహ్హిహ్హి" అంటూ వెకిలిగా నవ్వాడు ఆటో డ్రైవర్. సువర్ణకు పరిస్థితి అర్థమయ్యింది. గుండె పగిలి పెల్లుబుకుతున్న దుఃఖంతో "ఒరేయ్ దుర్మార్గుడా? ఎంత మంచివాడిలా నటించావురా..అమ్మో..నేనేం చెయ్యాలి దేవుడో" అంటూ భయంతో కళ్ళు గట్టిగా మూస్కొని ఏడ్వడం మొదలెట్టింది సువర్ణ.

"ఏయ్ నోర్మూస్కో" అంటూ గదిమాడు శీను. ఆటో మరి స్పీడందుకొని చీకటి అలుముకొన్న పొలాల వైపు పరుగు తీసి ఓ చోట ఆగింది. ఏం జరుగబోతుందో ఊహించుకొని ఆటో ఊచలు గట్టిగా పట్టుకొని తలను ఒళ్ళో దాచుకొనే ప్రయత్నం చేస్తూన్న సువర్ణను చేరి "జూడు మేడమ్! నఖరాలు చెయ్యకుండా సాత్ యిస్తే నీకేం అన్యాయం చెయ్యం. మా పన్జేస్కొని జల్దీ నిన్ను రోడ్డు మీద యిడ్సి పెడ్తం. యినక పోతే..." అంటూ సువర్ణ భుజాన్ని పట్టి ఊపుతూ పల్కాడు ఆటో డ్రైవర్.

"గిప్పుడు యిడ్సిపెట్టే ముచ్చటే లేదు. నఖరాలు జేస్తే పనైనాక పాతి పెట్టేస్తాం. ఎరకనా? మంచి మాటల్తో పన్జేయనిస్తే సరి..గిక్కడ నిన్ను బచాయించనీకి ఎవ్వడూ రాడు" శీను సువర్ణ ముఖాన్ని రెండు చేతుల్తో పైకెత్తుతూ పల్కాడు.

సువర్ణ పొంగి పొరలుతూన్న దుఃఖంతో-

"ఒరేయ్ నేను ఛస్తాను కానీ మిమ్మల్ని తాకనీయను. మీకు అక్క చెల్లెళ్ళు ఉండి ఉంటారు గదరా.." అంటూంటే...

శీను వెకిలిగా నవ్వి "మేడమ్ గీ సైన్మా డైలాగులు నద్వవ్; గింత దూరం గీ డైలాగులు యిననీకి రాలేదు" అంటూ ఆటోలో ఒదిగి కూర్చున్న సువర్ణను ఒడిసి పట్టుకోబోయాడు.

అంతలో ఓ వాహనం మలుపు తిరిగి అటే వస్తూన్నట్లు కన్పించింది. ఆటో డ్రైవర్, శీను ఇద్దరూ హెడ్‌లైట్ల కాంతి కన్పించగానే నిశ్చేష్టులై అలాగే నిలబడిపోయారు. పరుగులు తీస్తూ ఆ వాహనం ఆటోను చేరింది. పోలీస్ జీప్! పోలీసులను చూడగానే సువర్ణతోపాటు ఆటోను వదిలేసి పొలాల్లోకి పరుగుతీశారు ఆటో డ్రైవర్, అతని మిత్రుడు శీను. నల్గురు పోలీసులు జీపు దిగి వెంబడించి ఇద్దర్నీ పట్టుకున్నారు.

ఆనందాశ్చర్యాలతో సువర్ణ గుండె చెరువై కన్నీటి వరదైంది. చేతులెత్తి భగవంతుణ్ణి మనసారా మొక్కుతున్న సువర్ణను చేరి "భయపడకమ్మా మేం వచ్చాంగా" అంటూ ఊరట కల్గించటానికి ప్రయత్నించాడు సబ్ ఇన్స్‌పెక్టర్.

వెక్కిళ్ళను ఆపుకోటానికి ప్రయత్నిస్తూ రెండు చేతులెత్తి ఇన్స్‌పెక్టర్‌కి దండం పెట్టింది సువర్ణ.

"రామ్మా! జీపులో కూర్చో.." అంటూ సువర్ణతో అన్నాడు సబ్ ఇన్స్‌పెక్టర్. ఓ కానిస్టేబుల్ సువర్ణను జీపుదాకా తీసికెళ్ళి కూర్చోబెట్టాడు.

ఇద్దరు కానిస్టేబిల్స్ ఆటోడ్రైవర్‌ని, అతని స్నేహితుణ్ణీ అదే ఆటోలో తీసుకొని స్టేషన్‌కు బయలుదేరారు. పోలీస్ జీపు వాళ్ళననుసరించింది.

జీపులో కూర్చున్నా షాక్ నుంచి పూర్తిగా కోల్కోని సువర్ణను ఓదార్చుతూ "చూడమ్మా! ఈ రాత్రి పూట. ఇంత దూరం ఆటోలో ఎలా వెళ్ళాలనుకున్నావ్. చదువుకున్న దానివి. ఈ ఆటోవాడు నిజంగానే మంచి వాడైనా, ఇలాంటి ఐసోలేటెడ్ ఏరియాలో ఏ రౌడీలన్నా ఆటోను అడ్డగించి అత్యాచారానికి పాల్పడే ఛాన్సెస్ ఉన్నాయి కదా; కీడెంచి మేలెంచమన్నట్లు ఈ ప్రయాణం వల్ల కల్గే సౌకర్యం కన్నా దాని వల్ల కలిగే అనర్థాల గురించి ముందు ఆలోచించి జాగ్రత్తపడి ఉంటే ఇలా జరిగేది కాదు. నీ అదృష్టం బాగుండి అపాయం తొలిగింది. దానికి నువ్వు భగవంతుడికి, నాకూ కృతజ్ఞతా పూర్వకంగా చేతులు జోడించావు. కానీ నువ్వు నిజంగానే చేతులు జోడించవలసిన వ్యక్తి ఒకడున్నాడు. అటువంటి వారు మన సొసైటీలో ఏ కొద్దిమంది ఉన్నా క్రైమ్ రేటు తగ్గి ఎంతోమందికి మేలు జరిగే అవకాశం ఉంది. ఆటోవాడు ప్రక్కన ఎవ్వరన్నా వింటున్నారేమో అని అటూ యిటూ తిరిగి చూశాడే గానీ, ఆ యువకుడు వింటున్నాడన్న ధ్యాస వాడికి లేదు. విన్నా వాడివల్ల అపాయం లేదనుకొని నిర్లక్ష్యం చేసి ఉంటాడు. కానీ ఆటోవాడి సంభాషణంతా విని, ఏమీ ఎరుగనట్లు నటించి, ఆ యువకుడు ఆటోవాడు వెళ్ళగానే మాకు ఫోన్ చేసి అంతా వివరంగా తెలిపాడు. గనుకనే మేము సకాలంలో ఇక్కడికి చేరి నిన్ను రక్షించగలిగాము. ఆ వ్యక్తి, ఒక హేండీకాప్డ్ యూత్, టెలిఫోన్ బూత్ ఓనరు! గాడ్ బ్లెస్ హిమ్" అని సబ్ ఇన్స్‌పెక్టర్ అంటూంటే వణికే పెదాలతో తడారిన కళ్ళతో ఆ యువకుణ్ణి ఊహించుకొని మనసార మొక్కింది సువర్ణ.

## అశిన్ హేట్రిక్

కేరళ కుట్టి అశిన్ మలయాళ, తెలుగు భాషల్లో కంటే ఇప్పుడు తమిళ రంగంలోనే మంచి క్రేజ్‌ని సంపాదించుకుంది. నిన్నటి దీపావళికి రిలీజైన 'వేల్' సినిమా సూపర్ హిట్ కావడంతో వరసగా మూడేళ్ళ దీపావళి పండగకి మూడు హిట్లు సాధించిన తారగా అశిన్‌కి ప్రత్యేకతమైన గుర్తింపు లభించి ఆఫర్ల మీద ఆఫర్లు వచ్చిపడుతున్నాయిట. అందుకనే అశిన్ ఇప్పుడు తమిళ సినిమా రంగంపైనే దృష్టిని కేంద్రీకరిస్తోందిట. అఫ్‌కోర్స్ హిందీలో కూడా కృషి చేస్తోంది. అందుకనే తెలుగులో ఆమెకి సినిమాలు లేవిప్పుడు.

